

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 21 డిసెంబర్ 2025 పేజీలు 8


## రైతు సమస్యలను తెలుసుకునేందుకు...

# క్షేత్రస్థాయిలో మంత్రి నాదెండ్ల పర్యటన



- పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి
- మంత్రి మనోహర్‌కు ఘన స్వాగతం పలికిన గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కూటమి నాయకులు.

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన తోట్లవల్లూరు, వల్లూరు పాలెం గ్రామాల్లో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి పర్యటించి రైతులతో ముచ్చటించారు. కోత కోసి కుప్ప నూర్పిడి చేస్తున్న రైతులు, కల్లాల్లో దాన్యం ఆరబోసిన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తొలితాయునకు రాష్ట్ర గౌడ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కూటమి నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటాం అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల

2 లో



## నెట్ కార్బన్ జీరో చేయటమే లక్ష్యం

- నాలుగో ఏడాది కూడా ఇంధన పరిరక్షణలో జాతీయ స్థాయిలో మొదటి స్థానం
- ప్రతి గ్రామంలో సోలార్ రూఫ్ ప్రోత్సహించడం ద్వారా ఎనర్జీ ఆదా చేయొచ్చు
- ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడమంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్

2

## సామాజిక బాధ్యతగా

### పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి... : కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా పాటించి, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో జరిగిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.కలెక్టరేట్లో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు కార్యాలయపు సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాలు, ఎండిపోయిన ఆకులను, విరిగిపోయి పడిపోయిన చెట్టు కొమ్మలను తొలగించి మునిసిపల్ ట్రాక్టర్లకు ఎక్కించారు.ప్రతి శనివారం మాదిరిగానే ఈసారి కూడా జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి సిబ్బందితో కలిసి కలెక్టరేట్కు సైకిల్ పై వచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది కూడా సైకిల్ పై రావడం చెప్పుకోదగ్గ విశేషం. ఈసారి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ ని నడిపి అందరిని ఆశ్చర్య చకితులను చేశారు.

మిగతా 7 లో...

## ఆరోగ్య ఆంధ్ర దిశగా వడివడిగా అడుగులు



- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుందాం
- పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉందాం
- అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** సమష్టిగా అడుగులు వేస్తూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకుందామని.. ఈ క్రమంలో ఆరోగ్య ఆంధ్ర సాకారానికి కృషి చేద్దామని, పోలియో అంతమొందినా అప్రమత్తంగా ఉంటూ అయిదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం విజయవాడ, ఓల్డ్ జీజీహెచ్ వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

2

(మొదటిపేజీ తరువాయి)

## ఆరోగ్య ఆంధ్ర దిశగా వడివడిగా అడుగులు

రోటరీ, లయన్స్, ఇండియన్ మెడికల్ అసోసియన్ (ఐఎంఏ) తదితర సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పోలియోను అంతమొందించడం జరిగిందని.. అయితే ముందు జాగ్రత్తగా చిన్నారులకు ఆరోగ్యకరమైన బంగారు భవితను అందించాలనే ఉద్దేశంతో అప్రమత్తంగా ఉంటూ పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న బూత్ స్థాయిలోనూ.. ఈ నెల 22, 23వ తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, ప్రజా రవాణా, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారుల సమష్టి కృషితో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 611 గ్రామీణ బూత్‌లు, 355 అర్బన్ బూత్‌లు, 71 మొబైల్ బృందాలు, 35 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రత్యేక బృందాలు సేవలందిస్తాయన్నారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర చోట్ల కూడా పాయింట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఏ ఒక్కరూ మిగిలిపోకుండా 100 శాతం ఇమ్యునజైషేన్ జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. హనుమయ్య (ఐఎంఏ), డా. శ్రీదేవి, డా. శరత్ (ఐఏపీ), డా. చిలకపాటి రామ్ చంద్, డా. శ్యాం ముప్వ, డా. బోడేపూడి హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు పరామర్శ



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాలకు చెందిన వైసిపి సీనియర్ నేత గొర్రెపాటి మధుసూదనరావు, వార్డు సభ్యులు వేమూరి రాజబాబు, పిఎసిఎస్ మాజీ ఛైర్పర్సన్ వేమూరి రత్నశేఖర్ లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న వీరిని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి సింహాద్రి రమేష్ బాబు స్థానిక నేతలతో కలసి గొర్రెపాటి మధుసూదనరావు, వేమూరి రాజ బాబు, వేమూరి రత్నాశేఖర్ లను వారి గృహాలకు వెళ్లి పరామర్శించి దైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఘంటసాలపాలెం వైసీపీ నేత కొడాలి కుమారి మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను సర్పంచ్ ధోనే రజిని, వెంకటేశ్వరరావు లతో కలిసి కొడాలి నాగరాజు, కొడాలి కోటేశ్వరరావు, కొడాలి రాజశేఖర్ లను పరామర్శించి వారికి ధైర్యాన్ని నింపారు. వైసిపి మండల అధ్యక్షులు వేమూరి వెంకట్రావు, యూత్ కన్వీనర్ వేమూరి ప్రవీణ్, నేతలు గొర్రెపాటి జగన్మోనరావు, గొర్రెపాటి గోపాలరావు, దోనేపూడి వెంకట రామకృష్ణ చౌదరి, గరికిపాటి కృష్ణారావు, ఆకురాతి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎమ్ వివిఆర్ఎస్ఆర్ విద్యార్థుల స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ర్యాలీ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఎ ఎ ఎన్ ఎమ్ అండ్ వి వి ఆర్ ఎస్ ఆర్ పాఠశాలలో స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా గుడ్లవల్లేరు ఎంఈఓ జి.గోపాలరావు విచ్చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఆయన పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్, డాక్టర్ నవీన్ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా గుర్తించాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. తదుపరి విద్యార్థులు గుడ్లవల్లేరు అంబేద్కర్ నగర్, నెహ్రూనగర్, చంద్రన్న కాలనీ పర్యటించి అక్కడ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ప్లకార్డులను చేతబట్టి పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్ వి.ఎ.కుంజుమన్, వైస్ ప్రిన్సిపల్ జిఎం సత్యబాబు, డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కొండలమ్మ దేవస్థాన పరిసరాలు శుభ్రం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 20:** మండలం లోని వేమవరంలో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల మూడవశనివారం స్వచ్చంద్ర స్వర్ణాంధ్ర ఎస్ఏఎస్ఏ కార్యక్రమం అమలు చేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తల సభ్యులు నూతలపాటి లక్ష్మీ పావని, ఈఓ ఆకుల కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో మంత్రి నాదెండ్ల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

ధాన్యం సేకరించామన్నారు. సంక్రాంతి కల్లా 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణాజిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించామన్నారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని తెలిపారు. భారీ ఎత్తున జరిగిన దాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు ప్రభుత్వానికి ధాన్యం అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని, ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయం గా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని తెలిపారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. తొలుత మంత్రి నాదెండ్ల మనోహర్ పొలాల్లోనికి వెళ్లి నేరుగా రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు తుఫానుల వల్ల జరిగిన పంట నష్టాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని, పడిపోయిన పంట నూర్పిడిని పరిశీలించి, జరిగిన నష్టానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం తప్పకుండా అందుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతుల అభివృద్ధి కోసం అన్ని రకాల సమస్యలను తట్టుకునే కొత్త రకాల విత్తనాలు, పంటలు పండించే ఆధునిక పద్ధతుల గురించి రైతులకు తెలియజేయాలని వ్యవసాయ



అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తోట్లవల్లూరులో ఏర్పాటు చేసిన రైతుల సదస్సులో పాల్గొని వారి సమస్యలను విన్నారు. ఈ సమస్యలకు త్వరలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం, పంట నష్టాల పరిహారం, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ శనివారపు కృష్ణ సుమన్, తెలుగుదేశం తోట్లవల్లూరు మండల అధ్యక్షులు వీరపనేని శివరామ్, వారితోపాటు సీనియర్ నాయకులు, కూటమి నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# నెట్ కార్బన్ జీరో చేయటమే లక్ష్యం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** కర్బన రహితంగా రాష్ట్రాన్ని తయారు చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ అన్నారు. స్థానిక వివంతా హోటల్ లో శనివారం ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ వాలిడిక్టరీ కార్యక్రమం – 2025 స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ సెర్మనీ, షార్ట్ వీడియో కాంపిటీషన్ ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రాప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎమ్) చైర్మన్ కె. విజయానంద్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇంధన పరిరక్షణలో గత నాలుగేళ్లుగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిస్తున్నామన్నారు. 2015 లో హుదూద్ తుపాను తర్వాత వైజాగ్ నగరంలోని స్ట్రీట్ లైట్లన్నింటినీ ఎల్ఈడీ లైట్లుగా మార్చామని దీనివల్ల దాదాపు 45% వరకు ఇంధన పొదుపు సాధ్యమైందన్నారు. ఈ లైట్లను రిమోట్ ద్వారా మానిటర్ చేయడానికి సిసిఎంఎస్ (కేంద్ర నియంత్రణ, పర్యవేక్షణ వ్యవస్థ) బాక్సులను కూడా ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బి ఇ ఇ (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ), ఇఇఎస్ఎల్ (ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్) భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 కోట్లకు పైగా ఇళ్లలో ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశామని, దీనివల్ల 30% విద్యుత్ ఆదా అయిందన్నారు. ఫ్రిక్షన్ లేని ఎనర్జీ ఎఫీషియంట్ అగ్రికల్చర్ మోటార్లను ప్రవేశపెట్టడం ద్వారా వ్యవసాయ రంగంలో ఇంధన పొదుపు ను ప్రోత్సహించామన్నారు. ఇండస్ట్రీలలో 'పెర్ఫార్మెన్స్ అచీవ్ అండ్ ట్రేడ్' (పిఎటి) స్కీమ్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

మున్సిపల్ యాక్ట్ లో మార్పులు చేసి, కొత్త భవనాలకు ప్లాన్ సాంక్షన్ కావాలంటే తప్పనిసరిగా ఎనర్జీ ఎఫీషియంట్ ఎక్విప్‌మెంట్ వాడాలనే నిబంధనను (గ్రీన్ బిల్డింగ్ కోడ్) తీసుకువచ్చామని, ఇప్పటికే దాదాపు 2000 నుండి 3000 భవనాలను గ్రీన్ బిల్డింగ్స్ గా గుర్తించామన్నారు. రాష్ట్రంలో గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి నెట్ కార్బన్ జీరో చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్వర్ణాంధ్ర విజన్–2047 లక్ష్యంలో భాగంగా రాష్ట్రాన్ని కర్బన రహితంగా నెట్ జీరో కార్బన్ గా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో ఎక్కువగా మనం ఈ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీస్ ను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో సోలార్ రూఫ్ ప్రోత్సహించడం ద్వారా ఎనర్జీని ఆదా చేయడం, ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించడం చేయొచ్చన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కూడా తీసుకురావడం జరిగిందని వివరిస్తూ ఇందులో భాగంగా రానున్న 5 సంవత్సరాల్లో 160 గిగావాట్ల లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే దాదాపు ఒక 100 గిగావాట్ల వరకు మనం వివిధ రంగాల్లో సాధించేందుకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించామన్నారు. నిర్దేశించుకున్న కాలానికి పూర్తి అయితే నెట్ జీరో లక్ష్యానికి దగ్గరయ్యే అవకాశం ఉంటుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థి దశ నుంచే ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు 1600 వరకు మనం ఎనర్జీ లిటరసీ క్లబ్స్ అని ఏర్పాటు చేసామన్నారు. ఇంధన పరిరక్షణ, పొదుపు, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఏడాది వారోత్సవాలు నిర్వహించుకుంటూ చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలియజేశారు. ఏపీ జెన్కో సీఈవో, ఏపీఎస్ఈ సీఎం ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ ద్వారా ప్రతి సంవత్సరం నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ అనేది సెలబ్రేట్ చేసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, అన్ని విభాగాల్లో పలు కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. పాఠశాలల్లో ఎనర్జీ క్లబ్స్ ద్వారా విద్యార్థులలో యాక్టివిటీస్ చేయించామన్నారు. పరిశ్రమలు, ఎమ్మెస్ఎంఈలు, ఇతర ఇన్స్టిట్యూషన్స్, స్టేక్ హోల్డర్స్, రైతులకు కూడా ఎనర్జీ ఎఫీషియంట్ అప్లయన్సెస్, ఎనర్జీ సేవింగ్ డివైసెస్, ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్ మీద శిక్షణ, డెమోనస్ట్రేషన్ నిర్వహించామన్నారు. అలాగే నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో ఈవీ టెక్నాలజీ, ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల పై మూడు రోజుల ఎగ్జిబిషన్ కూడా నిర్వహించడం జరిగిందన్నారు.

భారత దేశంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ వలె, రాష్ట్రంలో ఇంధన పొదుపు కార్యక్రమాలను అమలు చేసేందుకు ఎస్ఈసిఎం స్టేట్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. స్టేట్ ఎనర్జీ ఎఫిషియన్సీ యాక్షన్ ప్లాన్, ఎనర్జీ ఎఫిషియన్సీ పాలసీలోని పారామీటర్స్ అన్నింటినీ ఇండస్ట్రీస్, డిస్కంలు, ట్రాన్స్ పోర్ట్, హౌసింగ్, బిల్డింగ్స్, మున్సిపల్ డిపార్ట్ మెంట్ వంటి వివిధ స్టేక్ హోల్డర్స్ తో కలిసి అమలు చేస్తున్నామని తెలిపారు. ఏపీసిపిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఇంధన పరిరక్షణ అవార్డులు గెలుచుకున్న సంస్థలకు, షార్ట్ వీడియో పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో ఇంధన పరిరక్షణ రంగంలో రాష్ట్రం నిరంతరం గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమన్నారు. ఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సిఎస్ విజయానంద్ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి గత నాలుగు సంవత్సరాల నుండి అవార్డులు రావడం చాలా సంతోషకరమన్నారు. ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా, ఏ పరిశ్రమ రావాలన్నా విద్యుత్ అవసరమని. అందుకే మనం విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని అన్నారు. పునరుత్పాదక ఇంధన వినియోగం పెరగడం వల్ల ఖర్చు కొంత తగ్గుతున్నా, మన డిమాండ్‌ను అందుకోవాలంటే చాలా వ్యయం చేయాల్సి ఉంటుందన్నారు. చాలా చోట్ల మనకు తెలియకుండానే విద్యుత్‌ను వృథా చేస్తున్నామని, వ్యవసాయ రంగంలో ఉచిత విద్యుత్ వల్ల, ఆటోమేటిక్ స్టార్టర్లు పెట్టుకోవడం వల్ల నీరు అవసరం లేకపోయినా విద్యుత్ వృథా అవుతోందని ఉదహరించారు. అలాగే గృహాలు, కార్యాలయాలలో అవసరం లేకపోయినా లైట్లు, ఫ్యాన్లు వేస్తుంటామని. ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేయడం అంటే రెండు యూనిట్లు ఉత్పత్తి చేసినట్లే అని అన్నారు. విద్యుత్ ను ఆదా చేసేందుకు రెండు జిల్లాల్లో వీధి లైట్లను రిమోట్ సహాయంతో ఎప్పుడైనా ఆన్, ఆఫ్ చేసే సౌకర్యం ప్రారంభించామని త్వరలో అన్ని జిల్లాలకు విస్తరించి ఇంధనాన్ని ఆదా చేద్దాం మని చైర్మన్ పి పుల్లారెడ్డి తెలియజేశారు. కార్యక్రమం అనంతరం ఇండస్ట్రీస్, సిమెంట్, ఫార్మా, బిల్డింగ్స్ కేటగిరీ, హోటల్స్ కేటగిరి, ఆర్టీసీ డిపోలు, బస్టాండ్ లు, ఇనిస్టిట్యూషన్ కేటగిరీలలో అవార్డులు, స్కూల్ పిల్లలకు షార్ట్ వీడియో కాంపిటిషేన్స్ లో కన్సోలేషన్ బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి కింద రూ. 20,000, రెండో బహుమతి రూ. 10,000, మూడో బహుమతి గా రూ. 5,000 అందించారు.

# సెయింట్ జోసెఫ్ పాఠశాలలో వైభవంగా సైన్స్ ఎగ్జిబిషన్





**గన్నవరం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** నిత్యం చదువులో నిమగ్నమయ్యే విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి, సృజనాత్మకతకు అద్దం పట్టారు. ఒకరిని మించి మరొకరు సైన్స్ ప్రాజెక్టులు రూపొందించి అతిథులను అబ్బురపరిచారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలు సందర్శకులను కట్టిపడేశాయి. గన్నవరం మండలం ముస్తాబాద్‌లోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం 'బ్రైట్ మైండ్స్ – స్పార్క్లింగ్ వాండర్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్' ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో సైబర్ నేరాలపై అవగాహన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పనితీరు, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్, ఆహార పదార్థాల ప్రాముఖ్యత, సోలార్ సిస్టమ్, వివిధ దేశాల నాణేలు, జాతీయ చిహ్నాలు, నీటి వనరుల సద్వినియోగం, లాభసాటి వ్యవసాయం, జీర్ణాశయ పనితీరు, కిడ్నీల పని విధానం, దంత సమస్యలు, భాషా భాగాలు, అక్షరాలు, గుణకారాలు, తీసివేతలు వంటి అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి ఎగ్జిబిషన్లు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం నాలుగు అంశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అవి – వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అని తెలిపారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంతో అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో చదువులో మరింత రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్లు బోయల బాలాజీ, కే. జోసెఫ్, కరస్పాండెంట్ సిస్టర్ టీనా, ప్రిన్సిపాల్ మిస్టర్ పరిమళ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జనన ఘట్టాన్ని విద్యార్థులు నాటిక రూపంలో కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.



## సెమీక్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వర్ల, వీరంకి

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో నిర్వహించిన "సెమీ క్రిస్మస్" వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గౌడ సంక్షేమ – అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవునిపట్ల విశ్వాసం కలిగి ఉండాలని సూచించారు. తొలుత కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ రాజా, గురుమూర్తిలను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి, కరుణకు ప్రతీక క్రిస్మస్: పామర్రు ఎమ్మెల్యే వర్ల



**పామర్రు మేజర్ న్యూస్:** క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు టౌన్ బాపూజీపేటలో జరిగిన "సెమీ క్రిస్మస్" వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ సేవకులతో కలిసి క్యాండిల్ సర్వీస్ చేసిన ఎమ్మెల్యే కేక్ కట్ చేసి విశ్వాసులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, క్రైస్తవ విశ్వాసులు, దైవ సేవకులు పాల్గొన్నారు.

## పెడనలో రూ.9.37 కోట్లతో రోడ్ల అభివృద్ధి



**పెడన, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో 9.37 కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి పరుస్తున్నట్లు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బంటుమిల్లి కృత్తివెన్ను పెడన గూడూరు మండలాలకు సంబంధించి ప్రధానంగా ఆరు రోడ్లను అభివృద్ధి పరుస్తున్నట్లుగా కాగిత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెడన మండలంలో పిబీజీ రోడ్డు నుంచి కాకర్లమూడి వరకు 2.09 కోట్లు ఎం ఈ రోడ్డు నుంచి కొంకేపూడి – ఈదుమూడి వరకు 2.04 కోట్లు కృత్తివెన్ను మండలంలో బి ఎల్ రోడ్డు నుంచి చెరుకుమిల్లి వరకు 82 లక్షలు గూడూరు మండలంలో బి ఎస్ ఎన్ ఎం నుంచి గూడూరు – కోకనారాయణ పాలెం వరకు 1.33 కోట్లు రాయవరం –పోలవరం వరకు 99 లక్షలు బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి – నరసప్ప చెరువు రోడ్డుకు 2.10 కోట్లు మంజూరుయినట్టు ఎంఎల్ ఎ తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

## బాల్య వివాహాలను అరికడదాం...
### తాళ్లపాలెంలో అవగాహనా సదస్సు



**పెడన, మేజర్ న్యూస్:** తాళ్లపాలెం సెక్టార్ లోని తాళ్లపాలెం హై స్కూల్‌లో శనివారం బాల్య వివాహాలను అరికట్టి సమ సమాజాన్ని నిర్మిద్దామని పలువురు వక్తలు తెలిపారు. ఈ మేరకు బాల్య వివాహ రహిత రాష్ట్రం కోసం వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 27 నుంచి రానున్న 2026 మార్చి 8 వరకు ఈ కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ర్యాలీని నిర్వహించారు.బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే 1098,181100,112 నంబర్లకు ఫోన్ చేయాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి కృష్ణకుమారి కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోష్ణా దేవి అంగన్వాడీ కార్యకర్తలు పేపేటి ఉమాసుశీల విశ్వనాధపల్లి నిర్మలారాణి పీతల లక్ష్మీ కిషోర బాలికలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరిస్తాం



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాతకుంట్ల గ్రామ సచివాలయం గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్రా – స్వర్ణాంధ్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తామని సచివాలయం సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన అయ్యప్ప స్వామి గుడి రోడ్డు పనులు



**కోడూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రోడ్లు వేయడంలో కోడూరు జన సైనికులు రాజీ పడేది లేదంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ యువ నాయకులు వెంకట్రామ్ చొరవతో అయ్యప్ప స్వామి గుడి రోడ్డు పనులు జరుగుతున్నాయి. 180 మీటర్లు పంచాయతీ గ్రాండ్ నిధులు, మూడు లక్షలు, 180 మీటర్లు మండల పరిషత్ గ్రాండ్ నిధులు 3 లక్షలతో పనులు త్వరిత ప్రతిపదికిన జరుగుతున్నాయి. కూటమి నాయకులు గుడి రోడు పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు మర్రే గంగయ్య, కోడూరు టౌన్ జనసేన ప్రెసిడెంట్ కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ చైర్మన్ పోతబోయిన కరుణ్ కుమార్, కోడూరు లైన్స్ క్లబ్ చైర్మన్ పూతబోయిన సీతారత్న సాయిబాబు, కోడూరు నీటి సంఘాల వైస్ ప్రెసిడెంట్ బొచ్చు పూర్ణచంద్రరావు, లింగారెడ్డి పాలెం మాజీ పిఎసిఎస్ చైర్మన్ కడవకొల్లు శ్రీనివాసరావు, కొల్లి వెంకటేశ్వరావు ( చినబాబు ), తోట రాంబాబు, యర్రంశెట్టి దామోదర్, బడే కృష్ణ, మల్ల వెంకటేశ్వరరావు, పరిసే వెంకటేశ్వరావు, మాజీ డిసి వైస్ ప్రెసిడెంట్ కాగిత రామారావు, కడవకోల్లు శీను, కడవకొల్లు రంగా, జరుగు ఆదినారాయణ, అప్పికట్ల వినోద్,, కుటమ నాయకులు పాల్గొన్నారు...

## పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీ



**మైలవరం, మేజర్ న్యూస్ :** ఈ నెల 21న జరుగనున్న పల్స్ పోలియో డే 'ను పురస్కరించుకొని గ్రామంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రజలందరికి అందుబాటులో పోలియో చుక్కలు వేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారి కోసం బస్ స్థాండులో కూడా వ్యాక్సిన్ కేంద్రాన్ని ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం కొరకు రెండు చుక్కల మందు వేసి పోలియో రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం. అంజన,ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎంపిపి సురేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కైలే

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపిపి గోగం సురేష్ జన్మదినం సందర్భంగా పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో సురేష్ తో కేక్ కట్ చేయించి ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సాంఘిక సంక్షేమ గురుకులాల ఉమ్మడి జిల్లాల ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కృష్ణారావు పాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల, పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించి పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారన్నారు. పరిశుభ్రత పై విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి మొక్కలు పెంచుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే సిద్దయ్య ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలో ముస్తాబు...



**విసన్నపేట మేజర్ న్యూస్:** ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో ముస్తాబు పేరుతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో శుభ్రత పరిశుభ్రత పై అవగాహన పెంచటం. ప్రతిరోజు విద్యార్థులను పరిశీలించి ఎవరైతే పరిశుభ్రంగా పాఠశాలకు చేరుకొరో వారికి పరిశుభ్రత గురించి వివరించి పాఠశాలలోనే ముస్తాబయ్యే విధంగా వారి కొరకు అద్దము, దువ్వెన, పౌడర్, నెయిల్ కట్టర్ అందుబాటులో ఉండే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు చర్యలు తీసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పరిశుభ్రత పై అవగాహన పెంచడం వివిధ వ్యాధుల నుండి రక్షింపబడే విధంగా చేయడం. ఈ కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికా రి కె.శంకరరావు ఎం పి పి ఎస్ చంద్రుపట్ల గ్రామం లోని పాఠశాలలో పర్యటించి ముస్తాబు కార్యక్రమము గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు గన్నవరం విద్యార్థులు



**గన్నవరం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** ఈ నెల 20, 21 తేదీలలో కర్నూల్ లో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల జూనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపికైనారు. గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన యం. సాయి సత్య చిన్మయి, వి. యస్. సెయింట్ జాన్స్ పాఠశాల కు చెందిన కే జన్నీ ప్రజక్త, కేసరపల్లి వి కే ఆర్ కళాశాలకు చెందిన ఏ. రెహాన్, శారదా జూనియర్ కళాశాల (విజయవాడ) కు చెందిన డి. నాగ ప్రియూష గన్నవరం హైస్కూల్ ప్లస్ బాలికల కళాశాలకు చెందిన టి. రేవతి, ఇ. సాహితి, యల్. సుమతి, యం. యేసు కుమారి, టి. సాయి హర్షిత, ఏ. సంజన, జి. ప్రవీణ లు విజయవాడ లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచి కృష్ణా జిల్లానుండి రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా జూడో సంఘం సంయుక్త కార్యదర్శి డి.యన్ రాజు తెలిపారు.

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకులు సదా భార్గవి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముస్తాబు అనే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు భార్గవి మాట్లాడుతూ ఐదు నిమిషాలు పరిశుభ్రతకు కేటాయించడం ద్వారా చిన్నారులు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. సంక్షేమ విద్య సంస్థలో విద్యార్థులను విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్యం పట్ల రాష్ట్రస్థాయి నుండి జేఎన్బి నివాస్ పోర్టల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాయన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించారు. అనంతరం ముస్తాబు పోస్టర్ను ఆవిష్కరించారు. ఆశ్రమ పాఠశాలలను తనిఖీలు నిర్వహించారు. తరగతిలోని విద్యార్థులతో విద్యకు సంబంధించిన అంశాలను ఉపాధ్యాయులు బోధన తీరును పరిశీలించారు. వసతి గృహం, భోజనశాల,వంటగది,భోజనాన్ని తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం ఫణి ధూర్జటి, ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ఎంఈఓ కేశవరావు, హెచ్ఎం జి కవిత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు సన్మానం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** ఏ కొండూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిపిఆర్టియు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు సేవాదళ్ అధినేత డి శ్రీను అధ్యక్షతన శనివారం మండలంలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అభినందన సభ నిర్వహించారు. ఎంతో గౌరవ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని ఎంతో కష్టపడి ఉద్యోగం సంపాదించిన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు బహుకరించి శాలువలతో సన్మానించారు. అనంతరం డి పి ఆర్ టి యు మండల అధ్యక్షులుగా బి సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా డి రవి కృష్ణ కుమార్ లను నూతనంగా మండల శాఖ ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం డి జె యం డి ప్రసాద్, సంఘ నాయకులు రాజారావు, గిరిబాబు, సురేష్ బాబు, శ్రీనివాస్, రమేష్, కనకరాజు, శామ్యూల్, శివ, స్వరూప రాణి, లక్ష్మి ప్రియ పలువురు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్‌లో పాల్గొన్న లంక లితీష్



**మైలవరం మేజర్ న్యూస్ :** మైలవరం పొందుగల రోడ్డు లో గల చర్చిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు యొక్క త్యాగాన్ని, ఆయనమార్గాన్ని, ఆదర్శంగా తీసుకోవాలని, ఆ ప్రభు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలన్నారు.

# బలమైన కుటుంబ వ్యవస్థ ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యం





**పెడన,మేజర్ న్యూస్:** ఆరోగ్యకరమైన కుటుంబ సంబంధాలు సామాజిక స్థిరత్వానికి మూలం, నేరాలు, సామాజిక వ్యతిరేక ప్రవర్తనలను తగ్గిస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గుట్టాల గోపి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉదయం పెడన మండలంలోని పెడన ఫంక్షన్ హాల్లో జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలతో కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్తంగా నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ఎస్ఏ), ప్రభుత్వానికి న్యాయవ్యవస్థలకు మధ్య వారధిగా ఉండి పని చేస్తుందన్నారు. డిఎల్ఎస్ఏ, రాజీ మార్గం ద్వారా కక్షిదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం అందిస్తుందన్నారు. సామాన్యులకు న్యాయం అందుబాటులో ఉంచడం, సాంఘిక దురాచారాల పోరాటంపై ప్రజలకు అవగాహన కల్పించడం, పిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా దూరమైన వారిని గుర్తించి వారికి చేరువ చేసేలా చర్యలు తీసుకోవడంపై డిఎల్ఎస్ఏ విశేష కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్పించుకుని అవసరం మేరకు మాత్రమే వాటిని ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువత జనాభా కలిగిన దేశం భారత్ అని, కానీ గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసై జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు సరైన మార్గంలో పయనించాలంటే ముందు తల్లిదండ్రుల ఆలోచనలు, ప్రవర్తన ఆదర్శంగా ఉండాలన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ సమాజంలో ఇప్పటికీ బాల్యవివాహాలు జరగటం విచారకరమన్నారు. వివాహానికి సరైన వయసు లేకపోవడం వల్ల తల్లితోపాటు పుట్టబోయే సంతానికి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉండి న్యాయ సహాయం అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందించడం అభినందనీయమని, దీనిపై అవగాహన కలిగి డిఎల్ఎస్ఏ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలోని యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను దుర్భలం చేసుకోవద్దని కోరారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లి పాత్ర ఎంతో కీలకమని చెబుతూ, వారి మానసిక ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ కుటుంబంలో పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెబుతూ, వారితో ప్రేమగా, స్నేహంగా మెలగాల్సిన అవసరం ఉందని, తద్వారా చెడు వ్యసనాలకు బానిసలుగా మారే అవకాశాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పథకాలు పిల్లలకు అనుకూలమైన చట్టపరమైన సేవలు (చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్)పై అదనపు సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ యుగంధర్, అదేవిధంగా మాదకద్రవ్యాల అవగాహన వెల్నెస్ నావిగేషన్ పై ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి సాయిసుధా వివరించారు. దివ్యాంగులకు ఉపయోగపడే వినికిడి పరికరాలు, ముగ్గురు లబ్ధిదారులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు అందజేశారు. 14 మంది ఎస్టీ లబ్ధిదారులకు గొర్రెల పెంపకం కోసం రూ.6.30 లక్షల చెక్కును అందించారు. అదేవిధంగా 20,670 మంది డ్వాక్రా సంఘాల సభ్యులకు స్త్రీ నిధి నుంచి రూ.143.94 కోట్ల జీవనోపాదుల రుణాల చెక్కును, 9,458 స్వయం సహాయక సంఘాలకు రూ.726.43 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, అదేవిధంగా సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ కళాకారులు లఘు నాటిక ప్రదర్శన, జానపద గీతాలతో చైతన్యం కలిగించారు.

**ఆకట్టుకున్న స్టాళ్లు..** ఈ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా ఎస్పీ, డీఆర్వో కే చంద్రశేఖరరావు, ఇతర న్యాయమూర్తులతో కలిసి సందర్శించి తిలకించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు, కృష్ణా జిల్లా పోలీస్ విభాగం వారి మహిళలు చిన్నారులపై నేరాల నియంత్రణకై అవగాహన ప్రదర్శన, అదేవిధంగా సైబర్ నేరాల డిజిటల్ అరెస్ట్ పై అవగాహన, ఏపీఎస్ఆర్టీసీ ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల (సెర్ప్) ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన కలంకారి హ్యాండ్లూమ్స్, ఇతర ఉత్పత్తులు, మైనారిటీ విద్యార్థులు, ముస్లిం కమ్యూనిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరిస్తూ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ స్టాల్, ఉచిత వైద్య శిబిరం, మలేరియా డెంగ్యూ నివారణ సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు అందిస్తున్న పథకాలు, సంక్షేమ వసతి గృహాలు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వివిధ ఉపకరణలు, అగ్నిమాపక సేవల శాఖ వారి అవగాహన ప్రదర్శన, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం వారి అంగన్వాడి ప్రీ స్కూల్ ప్రదర్శన, అదేవిధంగా బాల్యవివాహాల నిషేధంపై చిన్నారుల వేషధారణను అతిథులు ఆసక్తిగా తిలకించారు.

కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, బీసీ కార్పొరేషన్ ఈడి రాజేంద్ర ప్రసాద్, సాంఘిక, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పమిడిముక్కల స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** పమిడిముక్కల పోలీస్ స్టేషన్ ను గుడివాడ డి.ఎస్.పి వి. ధీరజ్ వినీల్ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా ఆయన స్టేషన్ లో రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన అక్కడ పాటిస్తున్న పరిశుభ్రతపై సిబ్బందిని అభినందించారు. అనంతరం మండలంలోని మహిళా పోలీసులతో మాట్లాడి వారికి పలు సూచనలు అందించారు. గ్రామాలలో జరుగుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు స్టేషన్ కు సమాచారం అందించాలని, తద్వారా గ్రామాల్లో శాంతిభద్రతలు సక్రమంగా ఉండేలా చూసేందుకు దోహదపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చివరగా అక్కడ సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సిహెచ్.చిట్టిబాబు, ఎస్ఐ బి.శ్రీను, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కైలే



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని పలు గ్రామాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పామర్రు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. మండల పరిధిలోని నాగాపురం, సోమవరప్పాడు, వెంట్రప్రగడ గ్రామాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయన నాగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్.సి.యం చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అక్కడ జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సోమవరప్పాడు, వెంట్రప్రగడ గ్రామాల్లో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో కూడా అనిల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు ఎంపీపీ గోగం సురేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు పిల్లల భవిష్యత్తును కాపాడతాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పవిత్ర క్రిస్మస్ పురస్కరించుకుని సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం మచిలీపట్నం ఆర్కే కాలేజీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్కే కళాశాలల అధినేత బండి రామకృష్ణ, ఎల్. సి.ఎఫ్ చర్చ్ నిర్వహకులు టీ. ప్రభాకర్, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ శాయన సుశీలరావు, దైవ సేవకులు ఎం. ఏసు పాదం, జాన్ కెనడి, గౌరీ శంకర్, ప్రభాకర్ ప్రేమ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డి. శివరామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్ సి ఎఫ్ చర్చ్ నిర్వాహకులు టీ ప్రభాకర్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ పండుగ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగని నిన్ను వలె ఇతరులను ప్రేమించమని బైబిల్ సూక్తులు అందరూ పాటించాలని అన్నారు. ఆర్కే కళాశాల ద్వారా ఎందరో పేద విద్యార్థులకు విద్యాదానం చేస్తున్న బండి రామకృష్ణ వంటి వ్యక్తులను ప్రోత్సహించాలని అన్నారు. ఆర్కే కళాశాల అధినేత బండి రామకృష్ణ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ పండగ ద్వారా పరస్పర అభినందనలు తెలియజేసుకోవడం మంచి సంస్కృతి సంప్రదాయానికి నాంది అని అన్నారు. తమ కళాశాలలో గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా సెమీ క్రిస్మస్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సర్వ మతాల సారాంశం ఒకటేనని, మానవసేవే మాధవసేవ అని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. విశ్రాంత ఎడిషనల్ఎస్పీ సాయన సుశీలరావు మాట్లాడుతూ యేసు బోధనలు మంచి మార్గానికి నాంది ప్రస్తావనని అన్నారు. సెమీ క్రిస్మస్ పండుగ ఒకరినొకరు కలుసుకోవడం స్వీట్లు పంచుకోవడం అభినందనలు తెలియజేసుకోవడం మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. సెమీ క్రిస్మస్ భారీ కేకును బండి రామకృష్ణ దంపతులు కట్ చేసి విద్యార్థి విద్యార్థులకు పంపిణీ చేశారు క్యాండిల్స్ తో సెమీ క్రిస్మస్ పాటలు పాడారు. విద్యార్థులు యేసు జననం తెలియజేస్తూ పాడిన పాటలు అందర్నీ అలరించాయి బండి సత్యనారాయణ ప్రార్థనతో సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు.



## సెమీ క్రిస్మస్ వేడుకల్లో జంపాల

**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో థా మస్ చర్చ్ సంఘం వారు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడు కల్లో జంపాల సీతారా మయ్య క్రిస్మస్ పర్వదినాన్ని పరిష్కరించుకొని కొండపల్లి బి కాలనీ థామస్ చర్చి పాస్టర్ దినేష్ నిర్వహించిన సెమీ క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు లో పాల్గొని క్రిస్మస్ కేక్ కటింగ్ చేసి విశ్వాసులు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశాన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అనంతరంజంపాలసీతారామయ్య మాట్లాడుతూ కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే క్రైస్తవమని ఆ దిశగా ప్రతి ఒక్కరు సేవా భావంతో మెలిగి తోటివారికి సాయం చేయాలని అన్నారు. మహనీయుడు మానవునిగా సంచరించిన చరిత్ర క్రీస్తుదని అంతటి మహానుభావుడు కాబట్టి కాలాన్ని కూడా క్రీస్తుపూర్వం క్రీస్తుశకం అని విభజించబడి క్రీస్తు మూలంగా రెండు శఖాలుగా చరిత్రలో నిలిచి పోయిన విషయం గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో వి టి పి ఎస్ సి,, రామాంజనేయులు ఎస్సీ ఎడియం నాగేశ్వరరావు డిప్యూటీ సెక్రటరీ శ్రీదేవి జాను బాబు సత్యనారాయణ ఇస్సాకు సుబ్బయ్య వివిధ హోదాల్లో ఉన్న పాస్టర్స్ అందరూ పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## మొవ్వలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర

**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ పీ.ఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్ర ప్రభుత్వంలక్ష్యానికి అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర గా తీర్చిదిద్దుతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాలలోని సుమారు 700 మందికి పైగా గల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు నిర్వహించే పాఠశాల అసెంబ్లీలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. ఉమాశ్రీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేసి ప్లే కార్డులు చేతబూని నినాదాలతోర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోడూరు పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోండి



**కోడూరు మేజర్ న్యూస్ :** పల్స్ పోలియో కార్యక్ర మంలో భాగంగా ఆదివా రం ఐడియాల లోపు చిన్నారుల అందరికీ చుక్క లు వేయించాలని వైద్య అధికారిని రాణి సం యుక్త కోరారు శనివారం వైద్య సిబ్బందితో కలిసి కోడూరులో అవగాహన ర్యాలీ నిర్వహించారు పిహెచ్ సి పరిధిలోని 21 బూతులతో పాటు బస్టాండ్ పంచాయతీ కార్యాలయంలో ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు చుక్కల మందు చేస్తామని తెలిపారు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నో హెల్మెట్ - నో డ్రైవ్ అవగాహన ర్యాలీ



**జి కొండూర్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా పోలిసు కమీషనరేట్ – జి. కొండూరు పోలిస్ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని జి కొండూరు గ్రామంలో నో హెల్మెట్ – నో డ్రైవ్ అవగాహన ర్యాలీని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జి.కొండూరు సీఐ దాడి చంద్రశేఖర్ ఎస్ఐ కొమ్మిన సతీష్ కుమార్ తో శ్రీశ్రీ చైర్మన్ కిరణ్ కలిసి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరు నరసింహారావు పజ్జూరువెంకయ్య ఐ డి సి డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు, హెల్మెట్ ధరించండి అనే ప్లకార్డులు పట్టుకుని గ్రామం మెత్తం తిరుగుతూ అవగాహన కల్పించారు, అనంతరం సీఐ దాడి చంద్రశేఖర్ ఎస్ఐ సతీష్, మాట్లాడుతూ హెల్మెట్ అనేది భారం కాదు, మన ప్రాణాలను రక్షణ అంతేకాకుండా మన జీవితానికి భరోసా అని తెలిపారు, అనంతరం శ్రీ శ్రీ విద్యార్థులతో కలిసి గ్రామ ప్రధాన కూడలి వద్ద మానవ హారం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ గిరిజ ఏఎస్ఐ రాఘవయ్య మండల పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకం సురేష్ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు బుల్లి శ్రీనివాసరావు బెజవాడ గణపతి వేములకొండ నాగరాజు పాల్గొన్నారు.

# రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బల్లెం రోశయ్య - అన్నపూర్ణమ్మ దంపతులకు ఘన సత్కారం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పనిచేసిన ప్రముఖ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (ఈ ఎన్ సి) బల్లెం రోశయ్య–అన్నపూర్ణమ్మ దంపతులను వారి కుటుంబ ఆత్మీయులు గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నూతక్కి రాంప్రసాద్–రాజేంద్ర దేవి దంపతులు ఘనంగా సత్కరించారు. తమ స్వగ్రామమైన గడ్డమణుగు గ్రామానికి విచ్చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బల్లెం రోశయ్య –అన్నపూర్ణమ్మ దంపతులను నూతక్కి రాంప్రసాద్–రాజేంద్ర దేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. సాగునీటి ప్రాజెక్ట్ లు, కాలువల నిర్వహణలో బల్లెం రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు అందించి న అరుదైన సేవలను రాంప్రసాద్ కొనియాడారు. ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలంలోని ఓ మారుమూల ఉన్న గడ్డమణుగు గ్రామానికి చెందిన బల్లెం రోశయ్య తమ ప్రాథమిక విద్యను గడ్డమణుగు గ్రామంలోనే పూర్తి చేశారు. అక్కడి నుంచి జి.కొండూరు హైస్కూల్ లో పదో తరగతి పూర్తి చేసుకొని ఇంటర్మీడియట్ విజయవాడ లయోలా లో చదివారు. అనంతరం కాకినాడ రంగరాయి కాలేజీలో ఉన్నత విద్య బిఈ కోర్స్ పూర్తి చేసి డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం పొందారు. ఇంజనీరుగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో సలహాలు ఇచ్చే స్థాయికి ఎరిగారు. చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ 1996లో ఉద్యోగ విరమణ చేశారు. బల్లెం రోశయ్య సుమారు 70



ఏళ్ల పాటు సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో విశేష సేవలు అందించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనూ సాగునీటి ప్రాజెక్టు నిర్వహణలో సలహాదారుగా వ్యవహరిం చారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఆయన రైతాంగ సేవలను దృష్టిలో పెట్టుకొని తన సేవలు రాష్ట్రానికి అందించారు. పోలవరం ప్రాజెక్ట్, పోతిరెడ్డిపాడు, బనకచర్ల, పులిచింతల, పట్టిసీమ,వెలుగోడు, తెలుగు గంగ వంటి ముఖ్యమైన ప్రాజెక్ట్ ల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించారు. ప్రాజెక్టుల నిర్వహణలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ బల్లెం రోశయ్య తన అనుభవాలను పంచుకున్నారు.



## స్వచ్ఛ కలను సాకారం చేసుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం మార్కెట్ యార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మచిలీపట్నం మార్కెట్ యాడ్ నిత్యానందం పాల్గున్ని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోని స్వచ్ఛ కలను సాకారం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండు చుక్కలు పిల్లల భవిష్యత్తును కాపాడతాయి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రియమైన తల్లిదండ్రులకు, గ్రామ ప్రజలకు, మీ పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు కోసం ఒక ముఖ్యమైన సమాచారాన్ని మీకు తెలియజేస్తున్నాం. మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిధిలో గల అన్ని గ్రామాలలో ఈ నెల డిసెంబర్ 21వ తేదీన ప్రత్యేక పల్స్ పోలియో టీకా కార్యక్రమం జరుగుతుంది. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి ఉచితంగా పోలియో చుక్కలు వేస్తారు. మీ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయబడతాయి. **తల్లిదండ్రులు తప్పక గమనించండి:** మీ ఇంట్లో ఉన్న 5 ఏండ్లలోపు ప్రతి చిన్నారిని పల్స్ పోలియో బూత్‌కి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించండి. బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం రెండు చుక్కలు తప్పనిసరి మన గ్రామాన్ని పోలియో రహిత గ్రామంగా కొనసాగించడానికి మీ అందరి సహకారం అవసరం.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని జిల్లా పంచాయతీ అధికారి డా. జె. అరుణ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని చిన్నాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీపీఓ అరుణ గ్రామంలో గుర్రపు డెక్కతో తయారు చేస్తున్న జూట్ బ్యాగుల తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పక్కడబందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛ కలను సాకారం చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరాలను పరిశీలించి తద్వారా కలిగే లాభాలను వివరించారు. మాజీ ఎం పి పి కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పల్లెలను పరిశుభ్రతకి నిలయాలుగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రామిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్, డిప్యూటీ ఎం పి డి వో బాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కాగిత గోపాలరావు, కార్యదర్శి రాధాకృష్ణన్ పాల్గొన్నారు.

## సన్ స్టార్ స్కూల్, స్టార్ కాలేజీలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక సన్ స్టార్ స్కూల్, స్టార్ కాలేజీలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కృష్ణా జిల్లా డీసిఎంఎస్ చైర్మన్ బందరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ, మచిలీపట్నం ట్రాఫిక్ సి ఐ రాజు, వార్డు ఇంచార్జి కోటి, పాస్టర్ ఫిలిప్ పాల్గొని క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. స్టార్ విద్యాసంస్థల అధినేత, మెంటర్ పి.శ్రీరామ్ స్టార్ డైరెక్టర్ బి.అయ్యప్ప స్వామి స్టార్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎమ్ ఎల్ ఆదిత్య, సన్ స్టార్ స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రముఖులు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే విద్యార్థి దశ నుండి కష్ట పడి కాకుండా ఇష్టపడి చదవాలని, పాఠ్యపుస్తకాలే కాక పాఠ్యేతర పుస్తకాల పట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని అన్ని నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు.






## పులిగడ్డలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధనలకు అనుగుణంగా సమాజం లోని ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల ప్రేమ, ఆత్మీయత కనబరిస్తే సమాజంలో శాంతి, సౌఖ్యం విరజిల్లుతాయని గ్రేస్ బేతేల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పామర్తి ప్రశాంతి దీవెన అన్నారు మండల పరిధిలోని పులిగడ్డలో ప్రశాంతి దీవెన ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రేస్ బెతెల్ మినిస్ట్రీస్ చర్చ్ ప్రారంభించి నేటికి 25సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రశాంతి దీవెన క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంతి దీవెన పలువురు పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రిస్మస్ సందేశం వినిపించారు. అనంతరం పేద క్రైస్తవులకు దుస్తులు, దుప్పట్లు, గిన్నెలు పంపిణీ చేసి, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సి. హెచ్. రాజేష్, కె. ఏసుదాసు, ఎ.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు మొవ్వ విద్యార్థులు



**మొవ్వ మేజర్ న్యూస్:** కృష్ణా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో నిర్వహించిన వృత్తి అంశాలలో మొవ్వ పి.ఎం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభ అంశాలు రాష్ట్రస్థాయికి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యాయి. ఈ విషయాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎన్. ఉమాశ్రీ స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ పోటీలు మచిలీపట్నంలోని టీటీడీ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఎలక్ట్రానిక్స్& హార్డ్వేర్ అంశానికి మొదటి బహుమతులబించగా, పెర్ఫార్మెన్స్ ఫస్ట్ ప్రైజ్ డాక్టర్ థీమ్ కు లభించింది. వీరికి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఈ అంశాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశ్రీ తెలిపారు.

## కూచిపూడి నాట్యాన్నితిలకించడం నా పూర్వజన్మ సుకృతం

**మొవ్వ మేజర్ న్యూస్:** దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతలు పొందిన కూచిపూడి గడ్డపై నడిచి విద్యార్థుల నాట్యాన్ని తిలకించటం నా పూర్వజన్మ సుకృతమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం మోహన్ కుమార్ రవీంద్రనాథ్ ఠాగూర్ నాయర్(కేరళ) పేర్కొన్నారు. కూచిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను శనివారం పరిశీలించి ఆయన శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు ద్వారా అందించిన నాటి నేటితర కళాకారుల విశేషాలనుతిలకించి కళా పీఠంలో ఏర్పాటుచేసిన ఫోటోలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బ్రాంచ్ మేనేజర్లు వీరంకి జ్యోతి (కూచిపూడి), కొంపెల్ల అవధానులు (విజయవాడ), టి. శ్రీనివాసులు (మచిలీపట్నం), డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వరరావు (విజయవాడ) కళా పీఠం తరపున అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు. శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ నల్లగుళ్ళ వెంకటేశ్వరరావు, టీచింగ్ అసిస్టెంట్ పసుమర్తి హరినాథ శాస్త్రి, గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు ఫణి కుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా నాట్య విద్యార్థుల(ఎంపీఏ)ను అభినందించారు.

## ఉపాధి హామీ చట్టంలో చేస్తున్న మార్పులు ఉప సంహారించుకోవాలి

**మొవ్వ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో, మహాత్మా గాంధీ పేరును తొలగించి జీ రామ్ జీ పేరుతో పథకంగా రూపొందించటం, అలాగే ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించటం, రాష్ట్రాలపై 40 శాతం భారాలు మోపటం, కేంద్రం తెచ్చిన బిల్లుకు మన రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలు మద్దతు తెలిపిన దుర్మార్గ విధానాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఎ పి రైతు సంఘం,ఎ పి కౌలు రైతు సంఘం సంయుక్తంగా ఇచ్చిన పిలుపుమేరకు శనివారం మండల కేంద్రమైన మొవ్వ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో తీసుకొచ్చిన మార్పులకు సంబంధించిన బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణరావు, సిఐటియు మండల కన్వీనర్ కొడాలి శ్రీనివాసరావు, మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం,రైతు సంఘం నాయకులు బొల్లా. సుబ్రహ్మణ్యేశ్వర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, కాటా ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం కాటయ్య, ఉపాధి హామీ కార్మికులు కె. వెంకటరత్నం, నాగేంద్రం, శీలం రాంబాబు, నాంచారయ్య, కేసాని. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల తహసిల్దార్ కే. మస్తాన్ కు వినతి పత్రం సమర్పించినారు.

# ఉపాధి హామీ పథకం నిధులలో అక్రమార్కులతో కుమ్మకైనా అధికారులు..



**జగ్గయ్యపేట, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:** మండలంలో తిరుమలగిరి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల అక్రమాలపై ద్వామా నంది గామ క్లస్టర్ డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మికుమారి విచారణ జరిపారు. తిరుమలగిరి గ్రామ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులలో జరిగిన అక్రమాలపై గుడగుంట్ల విజయరాజు పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై మండల పరిషత్ అధికారి, ఉపాధి హామీ అధికారులు కుమ్మక్కై నామ మాత్రపు చర్యలను చేపట్టారు. ఈ చర్యలు సక్రమంగా లేవని తిరిగి మరల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చిల్లకల్లు పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేయగా వారు సంబంధిత జగ్గయ్యపేట మండల పరిషత్ అధికారికి సెప్టెంబర్ మాసంలో ఫిర్యాదును రిఫర్ చేస్తూ నివేదికను కోరినప్పటికీ మూడు మాసాల నుండి మండల పరిషత్ అధికారి వారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు అవినీతిపరులతో కుమ్మక్కై నేటి వరకు సమాచారం ఇవ్వకుండా దాసి ఉంచి విధులను నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఉపాధి హామీ పథకం అధికారి, జగ్గయ్యపేట మండల పరిషత్ అధికారుల తీరు వలన నాలాంటి పేదవర్గాల వారు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రభుత్వ ఆశయాన్ని దెబ్బతీసేలా తయారయ్యారని పేర్కొన్నారు. అక్రమంగా ప్రభుత్వ సొమ్ము జమ అయినా పోతురాజు అన్నపూర్ణ భర్త పీవీ వసంతరావు కుటుంబ సభ్యులు. వారికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్ పోతురాజు నాగ మల్లేశ్వరి భర్త చిన్న వసంతరావు, ఏపీఓ రామకృష్ణ లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, విచారణను నిర్లక్ష్యం చేసిన ఎపిడీ లు శ్రీనివాసరావు. పార్థసారథి, పిడి రాములపై విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తే కేవలం 11 వేల రూపాయల రికవరీ చూపించటం అధికారుల అవినీతికి నిదర్శనమని విచారణ అధికారికి వివరించారు. ఉపాధి హామీపై విచారణ చేపట్టిన డిడిఓ లక్ష్మీ కుమారి ముందు నిధులు స్వాహా చేసినవారు అలాగే వారికి సహకరించిన ఫీల్డ్ అసిస్టెంట్ గైర్హాజరైన విషయాన్ని ఆమె దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆమె వారితో కుమ్మక్కై దాటవేశారని విజయరాజు తెలిపారు. విచారణ అధికారి డి డి ఓ లక్ష్మీ కుమారి మాత్రం తప్పు చేసినందుకు ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించడం జరిగిందని వారి నుండి తిరిగి ఆ సొమ్మును చెల్లించాలని నోటీసు ఇచ్చినట్లు తెలపడంతో ఈ విషయాన్ని గ్రామస్తులు ఖండించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినందున నిర్లక్ష్యపు ఫీల్డ్ అసిస్టెంట్లు తొలగించామే తప్ప ఉపాధి హామీ పథకం వారు సస్పెండ్ చేయలేదని విచారణలో పాల్గొన్న గ్రామ టిడిపి నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు అభ్యంతరం వ్యక్తం చేయటం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏపీఓ రామకృష్ణ, గుడారు నాగార్జున, సచివాలయ కార్యదర్శులు కెజియా, రమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చట్టప్రకారం న్యాయంగా, శ్రద్ధగా పని చేయాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రతి అర్జీ పరిష్కారానికి అధికారులు చట్టప్రకారం న్యాయంగా, శ్రద్ధగా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రజల నుంచి 79 అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిశీలించి అధికారులతో సమీక్షించి పరిష్కారాలు సూచించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణాజిల్లాలో సమగ్ర త్రాగునీటి సౌకర్యం కల్పనకు వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు బాధ్యతగా పని చేయాలని సూచించారు. గ్రామ పరిస్థితులు, సమస్యలపై స్పష్టమైన అవగాహనతో సమస్యలను గ్రామ స్థాయిలోనే ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని, తద్వారా గ్రామాల్లో మంచి వాతావరణం నెలకొల్పేందుకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర పురస్కరించుకొని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, ఎఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయరాధిక, స్వచ్ఛ ఏపీ డైరెక్టర్ బోలెం నాగమణి, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఎంపీడీఓ ఎంఎం ఆనందకుమారి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీఈఈలు, ఏఈఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉద్యాన వన, మామిడి తోటల పైన అవగాహన సదస్సు




**రెడ్డిగూడెం, మేజర్ న్యూస్:** ఉద్యాన శాఖ, మామిడి పరిశోధనా కేంద్రం నూజివీడు వారి అద్వర్యంలో మండల పరిధిలో గల మద్దులపర్వ, రెడ్డిగూడెం, రెడ్డి కుంట గ్రామాల్లో మామిడి తోటల పైనా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో ప్రధాన శాస్త్రవేత్తలు బి. కనక మాలక్ష్మి మాట్లాడుతు రైతులు మితిమీరిన స్ప్రేయింగ్ లు చేయొద్దు అని బయోప్రొడక్స్ వాడొద్దు అని తేనే మంచు పురుగులు నివారణకు ఇమ్మెద క్లోప్రిడ్ 0.5 మి.లీ/ లీ అలగే వేపనూనె 3మి.లీ/ లీ కలిపి పిచికారీ చేయాలి అని స్లేజ్ థాయో మిథాక్సిమ్ 0.5 గ్రా/ మి.లీ ం వేపనునే 3మి.లీ/ లి స్ప్రే చేయండి అలాగే తామరపురుగుల నివారణకు ఫ్రైప్రోనిల్ రసాయనాలు 2%ఎక్రీ%/ లీ మార్పి మార్పి స్ప్రే చేయాలని, సూక్ష్మ పోషకాల లోపం లు యెక్కువ గా కనపాడు తోటలలో జింక్ 2 గ్రా ల/ లీ ం బోరన్ 2గ్రా/ లీ స్ప్రే చేయాలి జూన్ – జూలై నెలలో భూమిలో వేయాలి చిలేటెడ్ జింక్ బోరన్ 250 గ్రా/ మొక్క కు వేయాలి అని, రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రైతులు అడిగిన సమస్యలు సమాధానాలు ఇవ్వడం జరిగింది ఉద్యాన అధికారిమాట్లాడుతూ పండు సంచులు రాయితీ 25000 వరకు ఒక హెక్టార్ వరకు ఇవ్వడం జరుగుతుంది పై మందులు పై కూడా 1500 రాయితీ ఇవ్వడం జరుగుతుంది అని, కబట్టి రైతులు పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ అధార్ కార్డ్ జిరాక్స్ బ్యాంక్ అకౌంట్ నెం.తీసుకొని సంబందిత ఆర్ఎస్‌కె సెంటరు ఎఫ్ పి సి సెంటర్ ను సంప్రదించగలరని అన్నారు. జిల్లా ఉద్యానాధికారి మాట్లాడుతు డ్రిప్ స్ప్రింకలర్ రాయతీ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నరేంద్రకుమార్, జిల్లా ఉద్యాన అధికారి పి బాలాజీ కుమార్,మామిడి పరిశోధనా కేంద్రం అధిపతి బి కనక మాలక్ష్మి, రైతు లు ఆర్ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో 23వ సం. సెమీ క్రిస్మస్ వేడుకలు

**జి కొండూరు మేజర్ న్యూస్:** పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి స్థానిక గ్రామంలో కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో క్రైస్తవ సోదరులు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. పలు గ్రామాల నుంచి,సంఘాల నుంచి 250 మంది సేవకులు సంఘ విశ్వాసులతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం రెవరెండ్ స్టీఫెన్ జార్జ్, డాక్టర్ టీ.ప్రభు కుమార్ రఫా హాస్పిటల్ విజయవాడ దైవజనులు పాల్గొని వాక్యం చేత సేవకులను బలపరిచారు, సమాజంలో క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలు క్రైస్తవులకు కళ్యాణ వేదిక లేక పోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది కొంత స్థలాన్ని జి కొండూరు ఫెలోషిప్ తరపున కళ్యాణ వేదిక, కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవటానికి 10 సెంట్లు స్థలాన్ని కేటాయించాలని, గ్రామాల్లో 10 నుండి 15 కుటుంబాలతో సేవ చేస్తూ మందిరాలు కట్టుకుంటున్న సేవకులకు గ్రామ సచివాలయం పంచాయతీల ద్వారా పర్మిషన్లు ఇప్పించాలని వారి సమస్యకు పరిష్కారం చూపించాలని, క్రైస్తవ స్మశాన వాటిక లకు చుట్టూ తా ప్రహరీ గోడలు నిర్మించాలని,చేతి పంపు లు అనేక సమస్యల గురించి ఫెలోషిప్ కమిటీ నాయకులకు అధికారులకు తెలియపరిచారు. అనంతరం 2026వ సంవత్సరపు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేములకొండ వెంకటేశ్వరరావు, వేములకొండ తిరుపతి రావు వేములకొండ రాంబాబు, అంకెం సురేష్, అంకెం ఇందిరా ప్రియదర్శిని, గరికపాటి జైపాల్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు ఎన్ అబ్రహం, జి రమేష్, ఎం సామ్యేల్, యు మోహన్ రావు, వై నిఖిల్, ఫెలోషిప్ నూతన కమిటీ. ప్రెసిడెంట్ ఎన్ మెషక్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం కనకారావు, జనరల్ సెక్రెటరీ ఏ విజయ్ బాబు, ట్రెజరర్ జి డానియల్, జాన్ సెక్రెటరీ ఎన్ ఏసుదాసు, కార్యవర్గ సభ్యులు చిరంజీవి కుమార్ స్టీఫెన్ పాల్గొని ఘనంగా జరిగించారు.

# రహదారులే పరిపాలనకు సోపానాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రహదారులే పరిపాలనకు సోపానాలు అని స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం ఘంటసాల మండలం దేవరకోటలో స్టేట్ హైవే ప్లాన్ నిధులు రూ.5కోట్లతో దేవరకోట – కొడాలి ప్రధాన రహదారి నాలుగు కిలోమీటర్ల మేరకు నూతన రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పూజలు చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత పాలనలో ప్రధాన రహదారుల అభివృద్ధి విస్మరించటంతో రోడ్ల గుంతల మాయంగా మారాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని 23 ఆర్.అండ్.బీ తారు రోడ్లకు రూ.9.49 కోట్లతో మరమ్మతులు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కీలకమైన కోడూరు రోడ్డు నిర్మాణం పూర్తి చేశామన్నారు. రూ.2.50 కోట్లతో టీ.కొత్తపాలెం – గుల్లలమోద ప్రధాన రహదారి, రూ.1.77 కోట్లతో వక్కపట్లవారిపాలెం ఓఎన్జీసీ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఇటీవల రూ.2.50 కోట్లతో కోడూరు – ఊటగుండం రోడ్డు నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామీణ రహదారుల అభివృద్ధికి సాస్కి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మరిన్ని రహదారుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, పీఏసీఎస్ చైర్మన్ బండి పరాత్పరరావు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జనసేన మండల అధ్యక్షుడు కోన రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి యార్ల శ్రీకాంత్, సర్పంచ్ మద్దాల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ కొప్పుల రాములమ్మ, రైతు నేత వేమూరి రత్నగిరి, స్వచ్ఛ ఘంటసాల కన్వీనర్ గొర్రెపాటి సురేష్, ఆర్ అండ్ బీ డీఈఈ ఎం.రమేష్ చౌహాన్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, దేవరకోట టీడీపీ నాయకులు దోనేపూడి శ్రీనివాసరావు బుజ్జి, ఓంకార్, కొప్పుల వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను విస్తృతం చేసేందుకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ



**జగ్గయ్యపేట, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఆ లక్ష్యంతోనే అంగన్వాడీ వ్యవస్థలో స్మార్ట్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 278 మంది ఐసీడీఎస్ సిబ్బందికి ప్రభుత్వం స్మార్ట్ ఫోన్లను అందజేస్తోందని తెలిపారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఉక్కు కళా వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తాతయ్య ఐసీడీఎస్ సిబ్బందికి స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవల్లో వేగం, పారదర్శకత తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు అందించడం ద్వారా పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అందించిన 4జీ స్మార్ట్ ఫోన్లు సరిగా పనిచేయకపోవడంతో, ఈసారి 5జీ నెట్వర్క్కు అనుకూలంగా ఉన్న అధునాతన స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల జీతాన్ని రూ.11,500లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే మినీ అంగన్వాడీలను పూర్తి స్థాయి అంగన్వాడీ కేంద్రాలుగా మార్చిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ఐసీడీఎస్ సిబ్బంది అంకితభావంతో పనిచేసి కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తనవంతు పూర్తి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత బలోపేతం కావాలంటే కార్యకర్తల సమస్యలకు సమయానుకూల పరిష్కారం అవసరమని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే తాతయ్య అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి భోజనం చేసి, వారి సేవాభావాన్ని ప్రశంసిస్తూ వారికి ధైర్యం, ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ,సీడీపీఓ సత్యవతి, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, పోచంపల్లి సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, తక్కెళ్ళపాడు సర్పంచ్ కస్సుర్తి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టరేట్ లో ఎటువంటి మోటారు వాహనాలను అనుమతించకపోవడంతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కాలినడకన గాని, సైకిల్ పై గాని కార్యాలయం లోపలికి రావడం జరిగింది. నగరాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న మునిసిపల్ పారిశుధ్య సిబ్బందిని అధికారులు కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరూ అభినందించారు. అనంతరం డిఆర్ఓ అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 10 సూత్రాలలో భాగంగా ఆరోగ్య సూత్రమైన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలాగా తీసుకొని జిల్లాలో పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామన్నారు.ప్రతినెల 3 వ శనివారం పెద్ద స్థాయిలో అందరము స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కలెక్టరేట్లో ప్రతి శనివారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ నెల పర్యావరణ రంగంలో అవకాశాలు అనే ఇతివృత్తంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. మన పరిసరాల లో ఉన్న అవకాశాలను వాడుకుంటూ దాన్నుంచి పర్యావరణాన్ని ఎలా మెరుగుపరుచుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లా డెల్టా ప్రాంతం అయినందున గుర్రపు డెక్క చాలా ఎక్కువగా ఉందన్నారు. ఇదివరకే సర్క్యులర్ క్లస్టర్ ఎకానమీలో భాగంగా గుర్రపుడెక్కతో వివిధ రకాల అల్లికలతో చాలా అందమైన ఆకృతులను తయారు చేయడానికి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇచ్చామన్నారు. అది విజయవంతంగా నడుస్తోందన్నారు. దాన్ని ఇటీవల జరిగిన పార్ట్నర్షిప్ సమ్మిట్ లో ప్రదర్శనకు ఉంచగా సరఫరా చేయమని పెద్ద ఎత్తున ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఒకవైపు గ్రామీణ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం, మరొకవైపు చెత్త నుంచి సంపదను సృష్టించడం చేస్తున్నామన్నారు. చెత్త యాజమాన్యం నిర్వహణ సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నాయన్నారు. జిల్లాలో జెడ్ బి ఎన్ ఎఫ్ పేరుతో క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ కింద ప్రకృతి వ్యవసాయం వైపు పెద్ద ఎత్తున రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థుల స్థాయి నుంచి వారిలో అవగాహన వస్తే భవిష్యత్తులో రసాయన వ్యవసాయం కాకుండా ప్రకృతి వ్యవసాయం చేసే దిశగా వారి తల్లిదండ్రులను కూడా ప్రోత్సహిస్తారన్నారు. జిల్లాలో 106 పాఠశాలల్లో పెరటి తోటలు కిచెన్ గార్డెన్స్ పెంపక కార్యక్రమం చేపట్టామన్నారు.ఇలా జిల్లాలో అనేక కార్యక్రమాలను పర్యావరణ హితం కోసం చేస్తున్నామన్నారు.ఇంధనం పొదుపులో భాగంగా పిఎం సూర్యాఘర్ పథకం అమలులో రాష్ట్రంలోనే మన జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. దాన్ని ఇంకనూ మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియ అని ఒక రోజు రెండు రోజులది కాదని అనుకున్న లక్ష్యం నెరవేరేవరకు కొనసాగుతుందన్నారు.ప్లాస్టిక్ నివారణలో భాగంగా కలెక్టరేట్లో ప్లాస్టిక్ సీసాల వాడకాన్ని నిషేధించామన్నారు. ఇందుకోసం కలెక్టరేట్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ స్టీలు సీసాలను అందజేశామన్నారు. మరో అడుగు ముందుకు వేసి కలెక్టరేట్లో గాజు సీసాల ద్వారా స్వచ్ఛమైన నీరు అందించే ఒక ప్లాంట్ ను త్వరలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఆ ప్లాంట్ ద్వారా గాజు నీటి సీసాలలో స్వచ్ఛమైన నీటిని నింపి కలెక్టరేట్ లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మరలా వాటిని సేకరించి శుభ్రం చేసి తిరిగి శుద్ధ జలాన్ని అందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో కలెక్టరేట్లోకి ఎక్కడ కూడా ఒక్క ప్లాస్టిక్ సీసా కూడా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు,జిల్లా పశు సంవర్ధక అధికారి చిన్న నరసింహులు, వయోజన విద్య ఏడి బేగ్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర కుమార్, సమాచార శాఖ డిడి యమ్. వెంకటేశ్వర ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి,జిల్లా ఖజానా అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏవో రాధిక, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది మున్సిపల్ కార్యాలయ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జలధీశ్వరస్వామి సేవలో పెడన ఎమ్మెల్యే

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వేంచేసి ఉన్న బాలపార్వతీ సమేత జలధీశ్వర స్వామిని కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం సాయంత్రం దర్శించుకున్నారు. దేవాలయ ముఖ మండపంలో కృష్ణప్రసాద్ను జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, శ్రీకాకుళం డీసీ చైర్మన్ అయినపూడి బాను ప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావులు దుస్సాలువాతో ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు, వేమూరి శివయ్య, భాషా తదితరులు పాల్గొన్నారు..

## ఉచిత నేత్ర వైద్య పరీక్షలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం కొల్లి రాజేష్ ఆర్థికసాయంతో నిర్వహించారు. ఈ శిబిరంలో గుడివాడ లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఉచిత నేత్ర పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్లజోళ్లకు సిఫారసు చేశారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, లయన్స్ చైర్మన్ మెరుగు పెరుమాళ్లు, లయన్స్ ప్రతినిధులు కొండయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీ.జీ కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. మాధవి, కన్వీనర్ డాక్టర్ ఎం. అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పాన్ని కట్టుబడి ఉంటామని, ప్లాస్టిక్ నిర్మూలన చేయాలని పిలుపునిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు జగదాంబిక, డాక్టర్ సిహెచ్. ఆనంద్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 36 లక్షలతో హెల్త్ వెల్నెస్ సెంటర్కు శంకుస్థాపన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల పరిధిలోని లంకపల్లి లో రూ 36 లక్షలతో వెల్నెస్ సెంటర్కు కు స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ శనివారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36లక్షలు వ్యయంతో లంకపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్ వద్ద నూతనగా నిర్మించడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య విషయంలో ప్రభుత్వం ఎంత శ్రద్ధ తీసుకుంటుంది అనేది వెల్నెస్ సెంటర్ శంకుస్థాపన నిదర్శనం అన్నారు అలాగే చిటుర్పు, పాపవినాశనం, తెలుగు రావు పాలెంలలో వెల్నెస్ సెంటర్లకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ, మండలం టిడిపి అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, లంకపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్మారెడ్డి లీలా కృష్ణ, డిసి చైర్మన్ ఆయనపూడి భాను ప్రకాష్, వైస్ డిసి చలపతి, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఎండుకుదురు ఎంపీటీసీ కుమార్ రాజా, తాడికొండ చిన్నా, వీరమాచినేని ప్రసాద్, కనుమూరు సుబ్రహ్మణ్యం, గ్రామ ప్రముఖులు కొల్లూరి పద్మారావు, టిడిపి జనసేన కార్యకర్తలు గ్రామ ప్రజలు పంచాయతీరాజ్ డిఇ, మెడికల్ ఆఫీసర్ నికిత సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సూధాకర్ ఐడియల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సూధాకర్ ఐడియల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. శనివారం సూధాకర్ ఐడియల్ స్కూల్లో (ఎస్ఎల్సి) ప్రోగాం నిర్వహించారు. విద్యార్థి, విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ పాల్గొని పలు ప్రాజెక్టులు తయారు చేశారు. చైర్మెన్ సూధాకర్ రెడ్డి మాట్లాడుతు.. విద్యార్థి, విద్యార్థులో మరి ఎన్నో ప్రాజెక్ట్‌లో పాల్గొన్నారు. డైరెక్టర్ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగండి

**విద్యార్థుల భవితకు పునాది కెరియర్ ఎక్స్పో**

**కృష్ణాజిల్లా డిఇఓ యు వి సుబ్బారావు పిలుపు**





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగాలని, విద్యార్థుల భవితకు పునాది కెరీర్ ఎక్స్పో అని కృష్ణాజిల్లా డిఇఓ యు వి సుబ్బారావు అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో, మండల స్థాయిలో, ఉత్తమంగా నిలిచిన ఐదు ఎగ్జిబిట్స్ ను జిల్లాస్థాయిలో శనివారం స్థానిక టీటీడీ కళ్యాణమండపం నందు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఈఓ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, వారు ఎంచుకున్న కెరీర్‌లో అభివృద్ధి తదితర నైపుణ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ మార్గదర్శకులుగా, దిక్సూచిగా నిలవాలన్నారు. సమగ్ర శిక్ష ఏపీసి కృష్ణా వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కెరీర్ ఎక్స్పో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించిన కెరీర్ ఎక్స్పోలో విద్యార్థులు సమధికోత్సాహంతో పాల్గొనడం ఆనందదాయకంగా ఉందన్నారు. మండల స్థాయిలో ఆయా ఎంఈఓ ల ద్వారా 125 పాఠశాలల నుండి సెలెక్ట్ కాబడిన 5 ఉత్తమ కెరీర్ మోడల్స్‌ను ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. పదవ తరగతి తరువాత వివిధ కెరీర్ ఆప్షన్స్ గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అన్నారు. కష్టపడి కాకుండా, ఇష్టపడి ఏ పని చేసినా ఆ రంగంలో విజయం సాధిస్తామని తెలిపారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాను అగ్రభాగాన నిలబెట్టాలని కోరారు. ఉత్తమ ప్రతిభతో ఎంపిక కాబడిన ఐదు మోడల్స్ ను సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగింది. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కుమిదిని సింగ్ జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కెరియర్ ఎక్స్ పో ఉద్దేశం గురించి విద్యార్థులకు వివరించారు. కృష్ణా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్బిఐ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ జోనల్ మేనేజర్ ఆర్వి హనుమంతరావు, న్యాయ నిర్ణేతలు టి.సుధీర్ కుమార్, కోటక్ మహీంద్రా బ్యాంక్ మేనేజర్ డాక్టర్ టి.నాంచారయ్య, వైజాగ్ పాలిటెక్నిక్ కాలేజ్ మెకానికల్ ట్రేడర్ పి శేఖర్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ ట్రేడర్ డాక్టర్ సయ్యద్ సదాత్ అలీ, సీఎమ్ఓ టి .రమేష్ జి.సి.డి.ఓ. సీతా మహాలక్ష్మీ, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనలో పరివర్తన రావాలని, ప్రతి ఒక్కరూ తమతోపాటు గుడ్డ సంచిని పెట్టుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలని ప్రతి ఒక్కరూ తమతో పాటు బయటకు వెళ్లేటప్పుడు తమ తో పాటు నిత్యావసర వస్తువుగా గుడ్డ సంచిని పెట్టుకుని బయటికి వెళితే ఎటువంటి వస్తువు వినియోగం చేసుకున్న ఆ సంచిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించుకోవాలంటే మన వంతు సహాయంగా ప్రతి ఒక్కరు తమ తమ ఇళ్లల్లో మొక్కలను నాటుకోవాలని, మిద్దెల పైన కూరగాయలను పండించుకోవచ్చు అని, తద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పర్యావరణాన్ని కూడా పరిరక్షిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రాబోయే తరానికి మన ఇవ్వగలిగే ఆస్తి ప్రకృతి వనరులని, కావున పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధిస్తూ, సుస్థిరత్వం సాధించడంలో విజయవాడ నగరపాలక సంస్థను ఒక మోడల్ గా ఉంచాలని అది భావితరాలకు మాత్రమే సాధ్యమని, అక్కడ వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల మూడు సర్కిళ్ళు, అన్నీ వార్డుల్లో, ప్రతి సచివాలయంలో కార్యక్రమం జరిపి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై శ్రీనివాస్ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ సిబ్బంది పాల్గొన్నారు.



# జై స్వరాజ్ పార్టీ బలోపేతం చేస్తాం

**జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.హరిబాబు**



**విజయవాడ మేజర్ న్యూస్ :** జై స్వరాజ్ పార్టీ బలోపేతం కు కృషి చేస్తామని జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.హరిబాబు అన్నారు. జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ మురళీకృష్ణ ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ప్రధాన కార్యదర్శి టి.హరిబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం టి.హరిబాబు మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర కమిటీ వేయబోతున్నామని, అలాగే పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించినట్లు తెలిపారు. జై స్వరాజ్ పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర కమిటీ తో పాటు జిల్లా, గ్రామ కమిటీలు త్వరలో వేయబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లాకు చెందిన ఎమ్.శివ కుమార్ గౌడ్, రమేష్ బాబుతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# విజయక్రాంతి కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్థానిక విజయ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ ముఖ్య అతిధిగా పాల్గొని క్రిస్మస్ కేక్ కట్చేశారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పర్వదిన విశిష్టత, క్రీస్తు బోధనల సారాన్ని విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ విలేజ్ వి.పరిశుద్ధరాజు, ఐజీఎంఐ మినిస్ట్రీస్ కె.ఇమ్మానియేల్, పాస్టర్ రాజారత్నం, ఎసివిఎల్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరాంప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పాటలు, డ్యాన్సతో ఉల్లాసంగా గడిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధం




**నాగాయలంక, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21 నుండి 23 వరకు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి డాక్టర్ కే.శ్యాం ప్రసాద్ పి.హెచ్.సి నాగాయలంక సర్వం సిద్ధమైనది, పి.హెచ్.సి పరిధిలోని సచివాలయాల పరిధిలో 10 గ్రామాలలో 9 బూత్లు ఏర్పాటు చేయడమైనది అని ఒక మొబైల్ సెంటర్ ఒక ప్రివిసెట్ బూత్ ద్వారా ఈ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ తెలియపరిచినారు. ఈ కార్యక్రమాన్ని ర్యాలీలు, మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రతి గ్రామంలోనూ ప్రతి వార్డుల్లోనూ ప్రసారం నిర్వహించుచున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 1280 మంది ఐదు సంవత్సరముల లోపు బాల బాలికలకు పోలియో డ్రాప్స్ వెయ్యవలసిందిగా లక్ష్యం నిర్దేశించినారు ప్రజలందరూ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వారి పిల్లలను తల్లి దండ్రులతో ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్.శివయ్య సి.హెచ్.ఓ సి.హెచ్.రామారావు సూపర్వైజర్లు ఎం.ఎల్ హెచ్.పి.ఎస్, ఏ.ఎన్.ఎం ఎస్, ఎ.జి.ఎం.ఎస్ పాల్గొంటారని పోలియో చుక్కలు వారి వారి సన్నిహితులకు వారి పిల్లలకు తెలియపరచి పోలియో చుక్కలు వేయించుతారని తెలియపరిచారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999